క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నార్కట్‌పల్లి : చెర్వుగట్టు విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి కొత్తగా 11 కేవీ ఫీడర్ వేస్తున్నందున పలు గ్రామాల్లో గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ సహాయక ఇంజనీర్ చంద్రశేఖర్ రావు తెలిపారు. చెర్వుగట్టు సబ్ స్టేషన్ పరిధిలోని చెర్వుగట్టు, ఎల్లారెడ్డిగూడెం, శారుబావిగూడెం , కొండపాకగూడెం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆర్డీఓకు వినతి

చండూరు : దుబ్బాక నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి పై హత్యాయత్నానికి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ చండూరు మండలంలోని బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఆర్డీఓ దామోదర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, బూత రాజు దశరథ, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గుర్రం వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, మున్సిపల్ కౌన్సిలర్లు కోడి వెంకన్న, అన్నెపర్తి శేఖర్, కొండ్రెడ్డి యాదయ్య, గండూరి నగేష్, సంగెపు శ్రీనివాసులు, ఇరిగి రామకృష్ణ, కామిశెట్టి ఆంజనేయులు, కోటి చంద్రశేఖర్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

నేడు దివ్యాంగుల బస్‌పాస్ మేళా

మునుగోడు : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గురువారం దివ్యాంగులకు ఆర్టీసీ అధికారులు రాయితీ బస్‌పాస్ మేళా నిర్వహించనున్నట్లు మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని దివ్యాంగులు సదరం సర్టిఫికెట్లతోపాటు ఆధార్ కార్డు, మూడు ఫొటోలు తీసుకొచ్చి రాయితీ పాసులు పొందాలని కోరారు.

ఆర్థికసాయం అందజేత

మునుగోడు : మండంలోని చొల్లేడు గ్రామానికి చెందిన అబ్బగోని ప్రవీణ్ అనే యువకుడు ఆత్మహత్య చేసుకోగా దహన సంస్కారాల నిమిత్తం బాధిత కుటుంబ సభ్యులకు అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబాన్ని ఎంపీటీసీ వనం నిర్మలయాదయ్య, ఉప సర్పంచ్ గోదాల శంకర్ రెడ్డి తదితరులు పరామర్శించారు.

న్యూ విజన్ విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులతో అధ్యాపకులు

నకిరేకల్ : ఇటీవల విడుదలైన రామానుజన్ మాథ్స్ ఒలింపియాడ్ పరీక్ష ఫలితాల్లో నకిరేకల్ లోని న్యూవిజన్ విదార్థులు ప్రతిభ కనబర్చారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.అశోక్‌కుమార్ బుధవారం తెలిపారు. 10వ తరగతి విద్యార్థి ఎస్‌కె అఫ్షన్, 9వ తరగతి విద్యార్థులు కె. హర్షిత్‌రెడ్డి, ఎస్‌కె.రెహానా, 8వ తరగతి విద్యార్థులు కృత్విక, హేమశ్రీ , లోహిత, 7వ తరగతి విద్యార్థులు సరస్వతి, రాజకుమార్, మిన్హజ్, విఘ్నేష్, 6వ తరగతి విద్యార్థులు భరత్, సామ్యూల్ రాజ్, చంద్ర శ్రీనందన్, 5వ తరగతి విద్యార్థులు వికాస్, అరుణిది, 4వ తరగతి విద్యార్థిని నిషిత రాష్ట్ర స్థాయిలో ప్రతిభను కనబర్చారని తెలిపారు.

'కష్టకాలంలో కాంగ్రెస్‌ను బతికించా'

నకిరేకల్ : నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కార్యకర్తలకు అండగా ఉంటూ కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి పార్టీని బతికించానని కాంగ్రెస్ నేత దైద రవీందర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నాయకత్వం తనను అవమానపరుస్తూ నిర్లక్ష్యం చేస్తోందన్నారు. తనకు ఏదైనా సలహాలు ఇవ్వాలనుకుంటే తనకు ఫోన్‌చేసి చెప్పాలని కోరారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఇన్‌చార్జ్ తహసీల్దార్ తారకరామన్

సాక్షి ఎఫెక్ట్..

మర్రిగూడ : మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో సాక్షి దినపత్రికలో గత ఆదివారం కొనుగోలు కేంద్రాల ఏర్పాటిప్పుడు అనే కథనం ప్రచురితమైంది. స్పందించిన జిల్లా అధికారులు ఐకేపీ ఆధ్వర్యంలో మర్రిగూడ, యరగండ్లపల్లి గ్రామాల్లో శివన్నగూడ ఎఫ్‌పీసీఎస్ ఆధ్వర్యంలో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. డిప్యూటీ తహసీల్దార్ జూటూరు తారక రామన్, ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావు, ఏఓ హేమలత, ఏపీఎం సంకురావు తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి నిరోధకులకు గుణపాఠం చెప్పాలి

- నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి


నల్లగొండలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : నల్లగొండను అభివృద్ధి చేయకుండా గాలికి వదిలేసిన ప్రగతి నిరోధకులకు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి కోరారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని 13,14, 22 వ వార్డుల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు గుక్కెడు నీటి కోసం మహిళలు అరిగోస పడ్డారని అన్నారు. అలాంటి పరిస్థితి నుంచి సీఎం కేసీఆర్ మిషన్ భగీరథ పథకం తెచ్చి ఇంటింటికీ తాగు నీరు అందిస్తున్న విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. విద్యుత్ పై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఇవ్వాలనే ఆలోచన కాంగ్రెస్ నాయకులకు రాలేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తుంటే.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 3 గంటల కరెంట్ ఇస్తామంటున్నారని అన్నారు. గత ఎన్నికల్లో ఓడిపోగానే పారిపోయిన కాంగ్రెస్ నేత ఎన్నికలు రాగానే వచ్చి ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. ప్రజలందరూ ఐదేళ్ల అభివృద్ధిని చూసి, ఆలోచన చేసి ఓటేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మార్కెట్ చైర్మన్ చీర పంకజ్‌యాదవ్, కౌన్సిలర్ ఊట్కూరు వెంకట్‌రెడ్డి, గున్‌రెడ్డి యుగంధర్‌రెడ్డి, బోనగిరి దేవేందర్, సందినేని జనార్దన్‌రావు, లతీఫ్, బీపంగి యాదయ్య, ఆవుల రాములు, కంచనపల్లి రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

నల్లగొండ పట్టణంలోని 44వ వార్డుకు చెందిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు 400 మంది కొంగరి రఘు నాయకత్వంలో, 3వ వార్డు నుంచి లచ్చయ్య ఆధ్వర్యంలో 50 కుటుంబాలు బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, పేర్ల జానయ్య, వట్టిపల్లి శ్రీనివాస్, బోనగిరి దేవేందర్, జనార్దన్‌రావు, వంశీ, లోహిత్, రహీంఖాన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

చిరుమర్తిపై విమర్శలు తగవు

నకిరేకల్ : ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపై శాసన మండలి డిప్యూటీ మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని బీఆర్ఎస్ దళిత నాయకులు అన్నారు. నకిరేకల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యేపై అసభ్య పదజాలంతో మాట్లాడిన నేతి విద్యాసాగర్‌పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో యాతాకుల కిరణ్, పల్లె విజయ్, మాచర్ల సుదర్శన్, ముత్తమ్మ, శివమూర్తి, మేడి ప్రశాంత్, అరుట్ల శ్రవణ్, వంటిపాక నరేష్, సంపత్, దైద అఖిల్, పెరుమాళ్ల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

నేతి విద్యాసాగర్‌పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

కట్టంగూర్ : నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపై అనుచిత వ్యాఖ్యలు చేసిన శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఊట్కూరు ఏడుకొండలు డిమాండ్ చేశారు. బుధవారం కట్టంగూర్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో నేతి విద్యాసాగర్‌పై ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చినపాక పరుశురాములు, పులిగిల్ల సైదులు, మేకల రమేష్, ఊట్కూరి శంకర్, పులిగిల్ల వెంకన్న, దేవరకొండ నరేష్, మునుగోటి ఉత్తరయ్య, కత్తుల దేవేందర్, శ్రీను, పోతరాజు నాగేష్, కన్నయ్య, గణేశ్, బాలసైదులు ఉన్నారు.

నేతి విద్యాసాగర్ క్షమాపణ చెప్పాలి

చిట్యాల: నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపై అనుచిత వాఖ్యలు చేసిన రాష్ట్ర శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ వెంటనే క్షమాపణ చెప్పాలని చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్యగౌడ్ డిమాండ్ చేశారు. చిట్యాలలో బుధవారం నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో వారు మాట్లాడారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, పార్టీ ప్రధానకార్యదర్శి జిట్ట చంద్రకాంత్, కోనేటి కృష్ణ, జమాండ్ల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా విద్యాసాగర్ వ్యాఖ్యలను కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, ఏమ్మార్పీఎస్ నాయకుడు మేడి శంకర్ మాదిగ, చిట్యాల పట్టణ బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు చిత్రగంటి ప్రవీణ్ తదితరులు ఖండించారు.

పోలీసుల కవాతు


కవాతు నిర్వహిస్తున్న పోలీస్ బలగాలు

నకిరేకల్ : శాసన సభ ఎన్నిక నేపథ్యంలో నకిరేకల్ పట్టణంలో బుధవారం సీఆర్‌పీఎఫ్ జవాన్లు, పారామిలటరీ బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రాజశేఖర్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నా యకులు, ప్రజలు సహకరించాలని కోరారు. శాంతిభద్రతలకు ఆటంకం కలిగిస్తే తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐలు గోపికృష్ణ, సుధీర్ పాల్గొన్నారు.

స్రవంతి, కైలాస్‌ను కలిసిన కార్యకర్తలు


స్రవంతి, కైలాస్ నేతతో మాట్లాడుతున్న కాంగ్రెస్ కార్యకర్తలు

మునుగోడు : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాల్వాయి స్రవంతి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కై లాస్ నేతను కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బుధవారం మునుగోడులో కలిశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరి మునుగోడు అసెంబ్లీ టికెట్ తీసుకున్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తమతో ఇప్పటివరకు సంప్రదించలేదని అన్నారు. గతంలోలాగా స్వతంత్ర అభ్యర్థిగా ఇద్దరిలో ఒక్కరు నిలబడాలని, లేదంటే రాజగోపాల్‌రెడ్డితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయించి తమకు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన ప్రాధాన్యత ఇచ్చేలా హామీలు ఇప్పించాలని కోరారు. అతి త్వరలో నియోజకవర్గస్థాయి సమావేశం ఏర్పాటుచేసి రాజగోపాల్ రెడ్డితో మాట్లాడిస్తామని వారు కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మారగోని అంజయ్యగౌడ్, బొల్లం వెంకన్న, ఆరేళ్ల సైదులు, మేకల శ్రీనివాస్ రెడ్డి, కాటం వెంకన్న, ఇటుకలపాటి మధు, మందుల సైదులు, మేకల మల్లయ్య తదితరులు ఉన్నారు.

ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించండి

- నకిరేకల్ కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం


నకిరేకల్ : బాబాసాహెబ్ గూడెంలో ప్రచారం చేస్తున్న వేముల వీరేశం

నకిరేకల్ : తాను నకిరేకల్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి పనులు చేశానని, ఈ ఎన్నికల్లో ప్రజలు మరోసారి తనను ఆశీర్వదించి గెలిపించాలని నకిరేకల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం కోరారు. నకిరేకల్ మండలం నోముల, బాబాసాహెబ్‌గూడెం, నకిరేకల్ పట్టణంలోని పలు వార్డుల్లో బుధవారం ఆయన ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన రోడ్ షోలో ఆయన మాట్లాడారు. సోనియమ్మ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీంలపై ప్రజలు ఆలోచన చేయాలన్నారు. కాంగ్రెస్ గెలిస్తే పేదలకు ఇందిరమ్మ గృహాలు నిర్మించి ఇస్తామన్నారు. అనంతరం పలువురు నాయకులు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు, మాజీ మర్కెట్ చైర్మన్ వంటిపాక ఏసు రత్నం, పన్నాల రాఘవరెడ్డి, యాసా కరుణాకర్‌రెడ్డి, గాజుల సుకన్య, వంటిపాక శ్రీను, మమత సైదులు, కుంచం సోమయ్య, వెంకటరమణ పాల్గొన్నారు.

పలువురికి డాక్టరేట్ పట్టాలు ప్రదానం



పీహెచ్‌డీ పట్టా అందుకుంటున్న రేఖ వెంకటేశ్వర్లు


పట్టా అందుకుంటున్న టంగుటూరి సైదులు


డాక్టరేట్ అందుకుంటున్న రాచమళ్ళ శ్రీను

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని మహిళా డిగ్రీ కళాశాల ఫిజిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ రేఖ వెంకటేశ్వర్లు పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు ప్రొఫెసర్ సదానందచారి పర్యవేక్షణలో నానో విక్షేపిత సూపర్ అయానిక పదార్థాల విద్యుత్ వాహకత్వంపై అధ్యయనం చేశారు. మంగళవారం రాత్రి ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 83వ స్నాతకోత్సవంలో పీహెచ్‌డీ అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఘనశ్యామ్, అధ్యాపకులు, రేఖ వెంకటేశ్వర్లును అభినందించారు.


చండూరు: పీహెచ్‌డీ అందుకున్న రమాదేవి, నిర్మలానందం, చిదానందం


వలకీర్తి నర్మద

చందుపట్ల వాసికి పీహెచ్‌డీ..

నకిరేకల్ : ఉస్మానియా యూనివర్సిటీ 83వ స్నాతకోత్సవం సందర్భంగా నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామానికి చెందిన టంగుటూరి సైదులు మంగళవారం రాత్రి హైదరాబాద్‌లో ఓయూ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ రవీందర్, అడోబ్ సీఈఓ నారాయణ చేతుల మీదుగా పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. నల్లగొండ జిల్లా అభ్యుదయ కవిత్వం ఒక పరిశీలన అనే అంశంపై డాక్టర్ దాశరథుల నర్సయ్య పర్యవేక్షణలో సైదులు పీహెచ్‌డీ పూర్తి చేశారు. సైదులు ప్రస్తుతం నల్లగొండ ఎన్‌జీ కళాశాలలో పీజీ విభాగంలో అతిథి అధ్యాపకుడిగా పని చేస్తున్నారు.

ముగ్గురు కుటుంబ సభ్యులకు ఒకేసారి ..

చండూరు : చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేటలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. మంగళవారం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగిన 83వ స్నాతకోత్సవంలో అక్కా, ఇద్దరు సోదరులు డాక్టరేట్ పొందారు. అంగడిపేటకు చెందిన ఐ.రమాదేవి 'ఆంధ్ర మహాభారతం.. వ్యక్తిత్వ వికాసం' అంశంపై పీహెచ్‌డీ చేసి డాక్టరేట్ అందుకున్నారు. అదేవిధంగా రమాదేవి సోదరుడైన నిర్మలానందం ×చండూరు సాహితీ.. మేకల సాహిత్య సేవ'అంశంపై, మరో సోదరుడు చిదానందం 'పెన్నా శివరామకృష్ణ.. సాహిత్య అధ్యయనం'పై పీహెచ్‌డీ చేసి డాక్టరేట్ స్వీకరించారు. రమాదేవి ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్‌లోని ఆర్మీ మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకురాలుగా పనిచేస్తున్నారు. నిర్మలానందం హయత్‌నగర్ మైనార్టీ గురుకుల కళాశాలలో జూనియర్ లెక్చరర్‌గా, చిదానందం రంగారెడ్డి జిల్లా తిప్పాయిగూడెం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. కాగా.. వీరి పెద్ద సోదరుడు సచ్చిదానందం కూడా 12 సంవత్సరాల క్రితం ఇదే యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు.

చిత్తలూరు వాసికి..

శాలిగౌరారం : మండలంలోని చిత్తలూరు గ్రామానికి చెందిన రాచమళ్ళ శ్రీను మంగళవారం రాత్రి ఓయూ స్నాతకోత్సవంలో అడోబ్ సీఈఓ శాంతన్ నారాయణ్, విశ్వవిద్యాలయ వైస్‌చాన్సలర్ రవీందర్ చేతులమీదుగా డాక్టరేట్ అందుకున్నారు. లైబ్రరీ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగంలో 'మేనేజ్‌మెంట్ ఆఫ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ కలెక్షన్ ఇన్ యూనివర్శిటీ లైబ్రరీస్ ఆఫ్ తెలంగాణ ఏ స్టడీ' అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని అసోసియేట్ ప్రొఫెసర్ సిరందాసు యాదగిరి పర్యవేక్షణలో విశ్వవిద్యాయంలో సమర్పించినట్లు శ్రీను తెలిపారు. శ్రీను ప్రస్తుతం మిర్యాలగూడలోని కేఎస్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. కేఎస్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.భిక్షమయ్య, కళాశాల అధ్యాపకులు బుధవారం శ్రీనును అభినందించారు.

డాక్టరేట్ పొందిన నర్మద

చిట్యాల : ఉస్మానియా యూనివర్సిటీ స్నాతకోత్సవంలో చిట్యాల పట్టణానికి చెందిన వలకీర్తి నర్మద ఫార్మసీ విభాగంలో గవర్నర్ తమిళిసై, వీసీ ప్రొఫెసర్ రవీందర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా పొందారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ రవీంద్రనాథ్ పర్యవేక్షణలో డాక్టర్ మురళీధర్‌రెడ్డి సహకారంతో 'మెథడ్ డెవలప్‌మెంట్ అండ్ వాలిడేషన్ ఆఫ్ రెసిడ్యువల్ సాల్వేంట్స్ ఇన్ వేరియస్ డ్రగ్స్ యూసింగ్ హెచ్‌ఎస్‌జీసీ టెక్' అనే అంశంపై చేసిన పరిశోధనకు నర్మద డాక్టరేట్ పొందింది. ఈ పరిశోధన ద్వారా డ్రగ్స్ మార్కెట్‌లో వినియోగంలోకి వచ్చే ముందు దానిలోని హానికరమైన అంశాలను తెలుసుకునేందుకు ఉపయోగపడుతుంది.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిక

నల్లగొండ : పట్టణంలోని వివిధ వార్డులకు చెందిన 150 మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి బుధవారం ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2వ వార్డు పానగల్‌కు చెందిన 50 మంది యువకులు, ఆర్జాలబావి నుంచి 50 మంది, అదే విధంగా 4వ వార్డు కేశరాజుపల్లికి చెందిన 30 మంది స్థానిక కౌన్సిలర్ బోగరి ఆనంద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్ బుర్రి రజిత యాదయ్య, గుండగోని యాదయ్య, కొప్పు సత్తయ్య, కొమ్మన బోయిన జాని, హర్ష, కుందూరు జలంధర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ మందడి శ్రీనివారెడ్డి, లెంకల రాంరెడ్డి, తీపిరెడ్డి సంజీవరెడ్డి పాల్గొన్నారు.


కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న గుమ్మల మోహన్‌రెడ్డి

కోమటిరెడ్డిని గెలిపించాలి

నల్లగొండ టౌన్ : నల్లగొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మాజీ సర్పంచ్ బోదనం వెంకట్‌రెడ్డి కోరారు. బుధవారం నల్లగొండలోని ఎంపీ కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన వెంట పేర్ల ఈశ్వర్, జూలకంటి వెంకట్‌రెడ్డి, నలపరాజు రామకృష్ణ, నలపరాజు సైదులు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు


చిట్యాల: గుండ్రాంపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి, చెరుకు సుధాకర్


నార్కట్‌పల్లి : శంకర్‌రెడ్డికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చిట్యాల : బీఆర్ఎస్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మండలంలోని ఏపూరు, గుండ్రాంపల్లి గ్రామాల్లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి ఇంటింటి ప్రచారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అభివృద్ధి నిరోధకులను ఓడించాలని కోరారు. నకిరేకల్ నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త చెరుకు సుధాకర్‌గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను నకిరేకల్ ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొలను సునిత, జెడ్పీటీసీ సుంకరి ధనమ్మ, ఏఎంసీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, సర్పంచ్‌లు పాలెం మాధవి, రత్నం పుష్ప, మండల కోఆప్షన్ సభ్యుడు మోసీన్, బీఆర్ఎస్ యువజన, మహిళా విభాగం అధ్యక్షులు ఆవుల అయిలయ్య, తుమ్మల నాగరాజురెడ్డి, చెర్కుపల్లి శశిరేఖ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

నార్కట్‌పల్లి : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేరెడ్డి శంకర్‌రెడ్డి, వడ్డెగోని రామలింగయ్య బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారితోపాటు నడింపల్లి రవి, ప్రవీణ్, మరో 50 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పుల్లెలం ముత్తయ్య, వాజిద్, ఉప సర్పంచ్ సిరిపంగి స్వామి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు దోనపాటి విష్ణు, పట్టణ ప్రధాన కార్యదర్శి . ప్రజ్ఞాపురం రామకృష్ణ, మెడబోయిన శ్రీనివాస్, పుల్లెలం మహేష్, బొబ్బలి మల్లేషం, కన్నెబోయిన సైదులు, గోదల వెంకట్‌రెడ్డి, లింగస్వామి, నాగరాజు, రవి తదితరులు ఉన్నారు.

' కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు డిపాజిట్లు గల్లంతు చేయాలి '

నల్లగొండ టూటౌన్ : కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు అసెంబ్లీ ఎన్నికల్లో డిపాజిట్లు గల్లంతు చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్‌గౌడ్ ప్రజలను కోరారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని పలు వార్డుల్లో గడప గడపకు బీజేపీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలు పట్టించుకోని రెండు పార్టీల అభ్యర్థులకు ప్రజలు తగిన బుద్ధి జెప్పాలన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే నల్లగొండను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గోలి మధుసూదన్‌రెడ్డి, దాసోజు యాదగిరాచారి, వంగూరి రాఖీ, కత్తుల కొండయ్య, ఆవుల మధు, ఏరుకొండ హరి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని పట్టించుకోని వారిని ఓడించాలి

ప్రజల సంక్షేమం, అభివృద్ధి పట్టించుకోని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి అన్నారు. బుధవారం చర్లపల్లిలో ఇంటింటికీ బీజేపీ, గడప గడపకు అభివృద్ధి కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పట్టణ అభివృద్ధి కోసం రోడ్లు, జిమ్‌లు, పార్కులకు కేంద్రం నిధులు ఇచ్చినా ప్రధాని మోదీ ఫొటో పెట్టలేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరారు. చింతా ముత్యాల్‌రావు, కటకం శ్రీధర్, ఎం. కిషన్, ప్రసాద్, ఈశ్వర్, దేవేందర్, లక్ష్మయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

పలివెలలో మద్యం పట్టివేత

మునుగోడు : మండలంలోని పలివెల గ్రామంలో చండూరు ఎక్సైజ్ అధికారులు బుధవారం మద్యం పట్టుకున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గ్రామాల్లో బెల్టు దుకాణాల ద్వారా మద్యం విక్రయించవద్దని 15 రోజుల క్రితమే స్థానిక పోలీసులు, ఎక్సైజ్ అధికారులు సూచించారు. అయినా మునుగోడు మండలంలోని పలివెల గ్రామంలో పలువురు బెల్టు దుకాణాల యజమానులు మద్యం అమ్ముతున్న విషయం తెలుసుకున్న సిబ్బంది దాడులు నిర్వహించారు. గ్రామంలో చంద్రయ్య అనే వ్యక్తికి చెందిన బెల్టు దుకాణంలో రూ.15 వేల విలువ గల మద్యం పట్టుకుని సీజ్ చేశామని ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మహిళా హెడ్ కానిస్టేబుల్‌కు గాయాలు

రామగిరి(నల్లగొండ): రోడ్డు ప్రమాదంలో మహిళా హెడ్ కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం తిప్పర్తి మండల పరిధిలో చోటుచేసుకుంది. వివరాలు.. నల్లగొండ పట్టణం కేశరాజుపల్లి వద్ద గల హ్యాపీ హోమ్‌లో నివాసం ఉంటున్న కుర్రా భారతి తిప్పర్తి పోలీసు స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తోంది. బుధవారం సాయంత్రం విధులు ముగించుకుని స్కూటీపై ఇంటికి వస్తుండగా మల్లేపల్లివారిగూడెం వద్దకు రాగానే వెనుక టైరు పేలిపోయింది. దీంతో స్కూటీ అదుపుతప్పి కింద పడిపోయింది. ఈ ప్రమాదంలో భారతి తలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆమెను నల్లగొండలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌కు తరలించారు.

అగ్రకులాల పాలనకు స్వస్తి పలకాలి

మునుగోడు : అగ్రకులాల పాలనకు స్వస్తి పలకాలని మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ నియోజకవర్గ చైర్మన్ మాలిగ యాదయ్య పిలుపునిచ్చారు. బుధవారం మునుగోడులో మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ ఆధ్వర్యంలో పాలకులమా-పాలేర్లమా అనే నినాదంతో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ 75 ఏళ్లుగా అగ్రకులాల నాయకులు పరిపాలన కొనసాగిస్తూ బడుగు, బలహీన వర్గాల ప్రజలను అణచివేస్తున్నారని, ఇప్పటికైనా బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఐక్యం కావాలని కోరారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఏకమై రాజ్యాంగ పరంగా రావాల్సిన వాటా దక్కించుకునేందుకు పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెంకటేష్, బండా శ్రీశైలం, కోరే సాయిరాం, కూరేళ్ల వెంకట ఉదయకృష్ణ, కొండూరి శేఖర్, అంబల రవి తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు కార్మికులు ఉద్యమించాలి

మునుగోడు : కార్మికుల తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాలని సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను కోరారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన ఏఐటీయూసీ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమ కోసం అమలుచేస్తున్న పథకాలు అర్హులకు అందడం లేదన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం రద్దుచేయాలని చూస్తోందని అన్నారు. కార్మికుల తరఫున ఏఐటీయూసీ ఎల్లప్పుడు పోరాడుతుందన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు బెల్లం శివయ్య, మాలాద్రి, భీమనపల్లి స్వామి, నర్సింహా, నగేష్, హుస్సేన్, దొమ్మాటి గిరి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



కేతేపల్లి : ఇనుపాములలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కేతేపల్లి : మండలంలోని ఇనుపాముల గ్రామంలో బుధవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలత సురేష్, స్థానిక సర్పంచ్ జాల వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్ గోపాల్, బీఆర్ఎస్ నాయకులు కానుగు యాదగిరి, జి.సత్యనారాయణగౌడ్, మీసాల రాగ్ని, పసల ప్రేమ్, పాశం ప్రభాకర్‌రెడ్డి, బత్తుల సత్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మునుగోడు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆయా గ్రామాల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్, మండల అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, గిర్కటి నిరంజన్‌గౌడ్, కౌన్సిలర్లు నాగరాజు, సుల్తాన్ రాజు, బొడిగె అరుణబాలకృష్ణ, తాడూరి శిరీషపరమేష్, సర్పంచ్ ఎలువర్తి యాదగిరి, ఎంపీటీసీ చిట్టంపల్లి శ్రీనివాస్, ఊడుగు మల్లేష్, నవీన్‌రెడ్డి, ముత్యాలు, లింగస్వామి, మలిగె బాలకృష్ణ, గునమోని మల్లేష్, వెంకటేష్, పాల్గొన్నారు.

పంప్‌హౌజ్‌లో ఫిల్టర్ బెడ్ పరిశీలన


రికార్డులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

నల్లగొండ టూటౌన్ : పానగల్‌లోని మున్సిపాలిటీ పంప్‌హౌజ్‌లో మోటార్లు, ఫిల్టర్ బెడ్, రికార్డులను బుధవారం మున్సిపల్ కమిషనర్ కె.వి. రమణాచారి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతిరోజు ప్రజలకు అవసరానికి మించి నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. తాగు నీటి సరఫరాలో ఎక్కడా ఇబ్బందులు రాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. జనరేటర్‌ను కూడా అందుబాటులో ఉంచామని, తాగు నీటిని దుర్వినియోగం చేయకూడదని పట్టణ ప్రజలను కోరారు. కులాయి బిల్లులు చెల్లించి మున్సిపాలిటీకి సహకరించాలని కోరారు. ఆయన వెంట డీఈ వెంకన్న ఏఈ దిలీప్ ఉన్నారు.